# మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన సర్పంచ్



**దేవరకొండ ( డివిజన్) 07ఏప్రిల్ మహాప్రభ**
నేరడుగొమ్ము మండల కేంద్రంలో మంగళవారం 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ సర్పంచ్ పులికంటి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎంహెచ్ఓ డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ AI X-ray,కంటి పరీక్షలు,బి.పి, షుగర్ పరీక్షలు,రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా పంపిణి చేశామని అన్నారు.మెగా హెల్త్ క్యాంపును ఉపయోగించుకున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఆరోగ్యాంగా ఉండాలంటే ఆహారపు అలవాట్ల పైనే ఆధారపడి ఉంటుందని డాక్టర్ రాజేష్ తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ పులికంటి సుధాకర్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాహుల్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, మాజీ ఎంపీటీసీలు గిరి యాదయ్య,అన్నెపురెడ్డి వెంకటయ్య,ఉప సర్పంచ్ ఎలిజర్ల శ్రీను,ముక్కమల్ల శేఖర్,పంచాయతీ కార్యదర్శి శ్రావణ్,5 వ వార్డ్ మెంబర్ నాగటి అమృత, ఎంఎల్హెచ్ పి శిరీష, ఏఎన్ఎం సరిత, ఆశవర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య ,శివయ్య , కళ్యాణానికి రామకోటి తలంబ్రాలు

-గోటి తలంబ్రాల్లో నిమగ్నమైన రామకోటి రామరాజు కుటుంబం
-కళ్యాణానికి గోటి తలంబ్రాలు చాలా శ్రేష్టమైనవి
- భక్తిరత్నం జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**దుబ్బాక – ఏప్రిల్ 07 (మహాప్రభ)**
గజ్వేల్ లో ఈ నెల 11న జరిగే శ్రీ సీతారామ ఉమామహేశ్వరుల కళ్యాణానికి గోటి తలంబ్రాలు అందించాలని కంకణ భక్తుడయ్యాడు, శ్రీరామ కోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక , అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు , మంగళవారం నాడు అద్దాల మందిరం వద్ద రామనామ స్మరణ చేస్తూ రామకోటి రామరాజు కుటుంబ సభ్యులు గోటి తలంబ్రాలు ఒలిచి రామభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ రామనామం ఆమోగమైనదన్నారు. భద్రాచల రామయ్య కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొలిపించి 4 సార్లు అందించే మహాభాగ్యం కలిగిందన్నారు. అలాగే ప్రతి సంవత్సరం కూడా గజ్వేల్ లో జరిగే కళ్యాణానికి కూడా గోటి తలంబ్రాలు మరియు భద్రాచల ముత్యాల తలంబ్రాలు అందిస్తున్నామన్నారు. ఈ గోటి తలంబ్రాలు గజ్వేల్ నలుమూలల నుండి ఒలిచి అందిస్తున్నారు అన్నారు.

# కాచాపూర్‌లో బీజేపీ గ్రామ ప్రధాన కార్యదర్శిగా మెట్టు సంధీప్ ఎన్నిక

--- శాలువాతో ఘన సత్కారం



**బిక్కనూర్ ఏప్రిల్ 7 (మహాప్రభ)**
కాచాపూర్ గ్రామానికి చెందిన మెట్టు సంధీప్ (ముదిరాజు) బీజేపీ తరపున గ్రామ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ మిత్రులు కలిసి ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించారు. జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తూ పలువురు గ్రామస్థులు సంధీప్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంధీప్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూస శంకర్, పూస నరసింహులు, కామినేని సంతోష్ రెడ్డి, ఉడెం సంపత్, నవీన్ చారి, మోహన్ గౌడ్, పబ్బతి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు కార్యకర్తల సస్పెన్షన్

**గన్నేరువరం, ఏప్రిల్ 7 (మహాప్రభ)**
కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన ఇద్దరు కార్యకర్తలను సస్పెండ్ చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ప్రకటించారు.పారువెల్ల గ్రామానికి చెందిన చెక్కిళ్ల తిరుపతి గౌడ్, బోడ నరసింహారెడ్డి పార్టీకి నష్టం కలిగిస్తున్నారని ఆరోపిస్తూ, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు వీరిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు.ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి వారికి కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేశారు.

# KPL వేదికగా సైబర్ నేరాలపై అవగాహన




**కామారెడ్డి, ఏప్రిల్ 7:(మహాప్రభ)**
జిల్లాలో జరుగుతున్న కామారెడ్డి ప్రీమియర్ లీగ్ (KPL) క్రీడా వేదికగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. యువతను ఆన్‌లైన్ మోసాల నుంచి అప్రమత్తం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. జిల్లా సైబర్ క్రైమ్ విభాగం (D4C) ఎస్సై నరేష్ కార్యక్రమంలో పాల్గొని, సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న కొత్త తరహా మోసాలపై క్రీడాకారులకు వివరించారు. ముఖ్యంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్‌లు, ఇన్‌స్టంట్ లోన్ యాప్‌ల మోసాలు, సోషల్ మీడియా ఫ్రాడ్లు, సైబర్ స్టాకింగ్, పార్ట్‌టైమ్ జాబ్స్ పేరిట జరిగే పెట్టుబడి మోసాలు, ‘డిజిటల్ అరెస్ట్’ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులు పంపే ఫైళ్ల ఫైల్స్ డౌన్‌లోడ్ చేయడం ద్వారా మొబైల్ డేటా చోరీకి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అపరిచితుల నుంచి వచ్చే సందేశాలు, లింక్‌లపై స్పందించే ముందు తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ వెల్లడించవద్దని స్పష్టం చేశారు. ఏదైనా సైబర్ మోసం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా సంబంధిత వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్, పీసీ ప్రవీణ్ పాల్గొని క్రీడాకారుల సందేహాలను నివృత్తి చేశారు.

# దుబ్బాకలో అమరవీరుల స్తుపం స్థలం కోసం వినతి పత్రం

-వినతి పత్రం అందజేసిన కీసర స్వామి బాల్ రెడ్డి





**దుబ్బాక – ఏప్రిల్ 07 (మహాప్రభ)**
ఈరోజు గౌరవనీయులైన దుబ్బాక కమిషనర్ మరియు దుబ్బాక చైర్మన్ మరి అమరవీరుల స్తూపం ఏర్పాటు స్థలం కోసం వినతి పత్రము అందజేసిన కీసర స్వామి మరియు బాల్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం లో నుండి మొదలైన తెలంగాణ ఉద్యమం తెలంగాణ రాష్ట్రానికి పేరు వచ్చే విధంగా ఉద్యమ సమయంలో కూడా అన్ని పార్టీల యువకులు అన్ని కులాస్తుల యువకులు తలసికట్టుగా తెలంగాణ రాష్ట్రం కోసం నిరసన తెలిపారు అందుకే మన దుబ్బాకలో అమరులకు చిహ్నంగా మంచి అమరవీరుల స్థూపాన్ని అన్ని పార్టీల అతీతంగా నిర్మించుకుందాం అని అన్నారు. అదేవిధంగా దుబ్బాక టౌన్ లో అమరవీరుల స్తూపం స్థలం కేటాయింపు కొరకు అధికారులు త్వరగా కృషి చేయాలి అని కీసర స్వామి అన్నారు. బాల్ రెడ్డి వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల శృతిని చిరస్థాయిగా నిలబెట్టడం మన బాధ్యత రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన 19 69 మరియు మలి ఉద్యమ అమరులకు నివాళులు అర్పించేందుకు దుబ్బాక పట్టణంలో ఒక అమరవీరుల స్తూపం ఏర్పాటు చేయాలని ఆత్మ బలిదానాల ద్వారా ఏర్పాటు అయినటువంటి తెలంగాణలో అమరవీరుల గుర్తు చేసుకోవడానికి ప్రత్యేకంగా ఉన్న అమరవీరుల స్థూపం కోసం స్థలానికి కేటాయించాలని ఈరోజు వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు.

# వివాహేతర సంబంధం బహిర్గతం...

-ఉగ్రవాయిలో కిరాతక హత్య కేసు ఛేదన
ఇద్దరు నిందితులు అరెస్ట్
-- రిమాండ్‌కు తరలింపు




**కామారెడ్డి, ఏప్రిల్ 7:(మహాప్రభ)**
ఉగ్రవాయి గ్రామ శివారులో జరిగిన మేస్త్రి శివశంకర్ హత్య కేసును పోలీసులు కేవలం నాలుగు రోజుల్లోనే ఛేదించారు. వివాహేతర సంబంధం నేపథ్యంలో పుట్టిన అసూయే ఈ దారుణానికి కారణమని దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి విచారణ చేపట్టిన పోలీసులు, సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 3వ తేదీ ఉదయం ఉగ్రవాయి గ్రామ శివారులోని రాఘవేంద్ర రైస్ మిల్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనపడింది. పదునైన ఆయుధంతో పలు మార్లు పొడిచి హత్య చేసినట్లు తేలడంతో దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో మృతుడు శివశంకర్ అని గుర్తించారు. అతనికి, తోగరి భాగ్యలక్ష్మి అనే మహిళతో సన్నిహిత సంబంధం ఉన్నట్లు బయటపడింది. ఇదే మహిళతో పాలమాకుల శ్రీనివాస్ గౌడ్‌కూ సంబంధం ఉండటంతో అతడిలో అసూయ పెరిగింది.

**పన్నిన పథకం... అమలు చేసిన హత్య**
నిందితులు ముందస్తు ప్రణాళిక ప్రకారం ఏప్రిల్ 2న శివశంకర్‌ను మద్యం సేవించేందుకు మాయమాటలు చెప్పి ఆటోలో తీసుకెళ్లారు. అనంతరం ఉగ్రవాయి శివారులోని రైస్ మిల్ వద్దకు తీసుకెళ్లి కత్తితో కడుపులో పలు మార్లు పొడిచి హత్య చేశారు. మృతదేహాన్ని రోడ్డు పక్కన పడేసి పరారయ్యారు. 96 గంటల్లోనే పట్టుబడ్డారు పోలీసులు సాంకేతిక ఆధారాలు, సమాచారంతో నిందితుల జాడ కనుగొని, ఏప్రిల్ 7న సరంపల్లి క్రాస్ రోడ్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు.


**స్వాధీనం చేసిన వస్తువులు**
హత్యకు ఉపయోగించిన కత్తి, ఆటో వాహనం, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**నిందితులు**
పాలమాకుల శ్రీనివాస్ గౌడ్ (46), కాచాపూర్ గ్రామం తోగరి భాగ్యలక్ష్మి (40), కాచాపూర్ గ్రామం

**పోలీసుల హెచ్చరిక**
క్షణికావేశం, అసూయతో చేసే నేరాలు జీవితాలను నాశనం చేస్తాయని, నేరస్తులు ఎంతటి వారైనా చట్టం ముందు తప్పించుకోలేరని ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి హెచ్చరించారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన సీఐ శ్రీధర్ గౌడ్, ఎస్సై రంజిత్ సహా పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ఎండాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....

-ఉదయం 10 గంటలలోపు....
సాయంత్రం 6 గంటల తరువాత వెళ్ళాలి
-ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్



**దుబ్బాక – ఏప్రిల్ 07( మహాప్రభ)**
గత వారం రోజులుగా ఎండలు తీవ్రస్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ అన్నారు. దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఎండలు తీవ్ర స్థాయిలో మారడంతో ప్రజలు అవసరం అయితే తప్ప బయటకు రాకూడదని , వృద్ధులు , చిన్నారులు , జాగ్రత్తగా ఉండాలని బయటకు ఉదయం 10 గంటల లోపల సాయంత్రం 6 గంటల తర్వాత వెళ్లాలని , ఎండాకాలంలో కాటన్ దుస్తులు ధరించాలని ఎక్కువగా నీరు , కొబ్బరి బొండాలు , తాగాలని అన్నారు, వడదెబ్బ తగిలి చాన్స్ ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తలు తప్పనిసరి అని ఎండ సమయంలో అత్యవసరంగా బయటకు వెళ్లితే గొడుగు తీసుకెళ్లాలని , వడదెబ్బ లక్షణాలు జ్వరం తీవ్ర నేత్తినొప్పి , వాంతులు , విరోచనాలు , నొప్పులు ఉంటాయని , అలాంటివి ఎవరికి ఉన్న తొందరగా మన దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స తీసుకోవాలని దుబ్బాక సూపర్డెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ కోరారు.

